విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 05, జూలై 2025

ప్రజా సమస్యలు పట్టని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- ప్రధాని నరేంద్ర మోడీ ముందు మోకరిల్లుతున్న చంద్రబాబు, జగన్ మోహన్ రెడ్డిలు
- సూపర్ సిక్స్ హామీలను తక్షణమే అమలు చేయాలి
- అధికారంలోకి వచ్చి ఏడాది అయినా అమలుకు నోచుకోని హామీలు
- ప్యాపిలిలో ఘనంగా సిపిఐ మండల మహాసభ
- పట్టణ పురవీధుల మీదుగా భారీ ర్యాలీ

విశాలాంధ్ర - ప్యాపిలి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలు పట్టకుండా కార్మిక, కర్షకుల జీవితాలతో చెలగాట మాడుతున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు విమర్శించారు. శుక్రవారం ప్యాపిలి పట్టణంలో సీపీఐ మండల మహాసభ నిర్వహించారు. అంతకుముందు సీపీఐ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పట్టణ ప్రవీధుల గుండా ప్రజానాట్య మండలి కళాకారులచే డప్పు కళాకారులతో ప్రజలను ఆకర్షించే జానపద గేయాలు పాడుతూ, భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే విదేశాల్లో ఉన్న నల్లధనం తెచ్చి పేదలకు పంచి పెడతానని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కల్లబొల్లి కబుర్లతో ప్రజలను మోసం చేశారన్నారు. వరుసగా మూడు సార్లు ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపడు తున్న ఆయన ఇప్పటి వరకు నల్లధనంపై నోరు మెదపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కార్పొరేట్ సంస్థలకు దాసోహం అంటూ ప్రధాని మోడీ చేస్తున్న చర్యల ద్వారా అన్ని వర్గాల ప్రజలు నష్టపోతున్నారని విమర్శించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు బీజేపీతో పొత్తు పెట్టుకోకపోయి ఉంటే ఆ ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చేది కాదన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ద్వారా కేంద్రంలో బిజెపి మరోసారి అధికారంలోకి వచ్చింద న్నారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫల మైందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన ఇప్పటికీ సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకపోవడం బాధాక రమన్నారు. చంద్రబాబు నాయుడు, జగన్మోహన్ రెడ్డిలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రాధాకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్యలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు. డోన్, పత్తికొండ నియోజక వర్గాల్లోని చెరువులకు నీళ్లు నింపే కార్యక్రమంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. హంద్రీనీవా నుంచి చెరువులకు నీరు నింపితే ఈ రెండు నియోజకవర్గాల్లో రైతుల కష్టాలు తీరుతాయన్నారు. రైతుల కష్టాలు పట్టని ప్రభుత్వాలకుసీపీఐ రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందన్నారు. తక్షణమే ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న సీపీఐ మాత్రం ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్, పట్టణ సహాయ కార్యదర్శి పిక్కిలి వెంకటేష్, సీపీఐ సీనియర్ నాయకులు శ్రీనివాసులు, ప్రజా నాట్యమండలి కళాకారులు నాగరాజు, బాల రంగడు, రామదాసు, శివయ్య, ఆనంద్ కుమార, నాగేశ్వరరావు, శ్రీను, ఓబులేసు, చిన్న రంగడు, అమాలి, ఆటో, రిక్షా, నాయకులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

రూ.6400 కోట్ల ఫీజుల బకాయిలు విడుదల చేయాలి

విశాలాంధ్ర-డోన్ : ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఎన్నికల ముందు నారా లోకేష్ విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్ డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్ షిప్‌లు వసతి దీవెన బకాయిలు రూ.6400 కోట్లు విడుదల చేయాలని పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని కోరుతూ స్థానిక డోన్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నందు నిరసన తెలిపి, అనంతరం ఆర్డీఓ వినతిపత్రం అందజేశారు. సూర్య ప్రతాప్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రూ.6400 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు, కూటమి ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువగలం పాదయాత్రలో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజులలోపే విద్యార్థుల కష్టాలు తీరుస్తామని, విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, వసతి దీవెన బకాయిలు విడుదల చేస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారన్నారని, తక్షణమే విడుదల చేయాలన్నారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు అస్లామ్, ధనుష్, కుల్లాయ్, మహేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేదల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్‌లు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : తక్కువ ధరతో నిరుపేదల ఆకలి తీర్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రతిష్టాత్మకంగా ప్రారంభించి, నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అన్నారు. శుక్రవారం జిల్లా ఆసుపత్రి వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి ఆహారం ఏ సమయానికి వస్తుంది, ఎంతమందికి వస్తుంది, పారిశుద్ధ్య సిబ్బంది, ఎంత మంది ఉన్నారని వివరాలను ఆరా తీశారు. ఆహారం సరిపడా వస్తోందా, ఏమైనా తక్కువ వస్తుందా అన్న వివరాలను తెలుసుకున్నారు. అక్కడ భోజనం చేస్తున్న వారితో ఏ పని మీద వచ్చారు, ఆహారం రుచికరంగా ఉందా, బాగుందా, లేదా, ఆహారం సరిపోతోందా అని మాట్లాడారు. అనంతరం నిర్ణీత రుసుం రూ.5లు చెల్లించి కలెక్టర్ స్వయంగా భోజనాన్ని ఆరగించి ఆహారం నాణ్యతను పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, అన్న క్యాంటీన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వారి త్యాగాలను స్మరించుకుందాం

విశాలాంధ్ర - బేతంచర్ల : పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి, పింగళి వెంకయ్య వర్ధంతి, దొడ్డి కొమరయ్య వర్ధంతిల సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ప్రదీప్, మధు ఆధ్వర్యంలో చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం జాతి ,మత,కుల భేదాలు లేకుండా స్వాతంత్ర్యం మా జన్మ హక్కు అని ఎవరి పంతాలో వారు వీరోచిత పోరాటాలు నిర్వహించి అమరులయ్యారని, వారి త్యాగాల స్ఫూర్తితో నేటి యువత సమరశీల విరోచిత పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ప్రదీప్, మధు, ఎల్లకృష్ణలతోపాటుగా ముఖ్య నాయకులు కార్తీక్, సాయి తేజ, వెంకటాచారి, మున్నా, తిరుపాల్, ఖదీర్, శాంతిరాజ్, అస్లాం, తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేసి జీవో నంబర్ 77ను రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ తాలూకా కార్యదర్శి దినేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణంలోని డిగ్రీ విద్యార్థులతో కలిసి రాష్ట్ర సమితి పిలుపు మేరకు నంద్యాల రోడ్డు నందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రూ.6,400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్‌ల బకా యిలను విడుదల చేయాలని, ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పేద విద్యార్థులు చదువులకు స్వస్తి పలుకుతూ, కూలీ పనులకు వెళ్తున్నారని గుర్తు చేశారు. పీజీ విద్యను అభ్యసించడానికి విద్యార్థులకు ఆటంకంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలన్నారు. ఈ కార్యమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మహిమ రాజు, బన్నీ, నాగరాజు పాల్గొన్నారు.

మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన లక్ష్మీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర - బనగానపల్లె: టంగుటూరు సహకార సంఘం చైర్మన్గా ఎన్నికైన టంగుటూరు గ్రామానికి చెందిన లక్ష్మీకాంత్ రెడ్డి శుక్రవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించారు. అనంతరం పుష్పగుచ్చం అందజేశారు. టంగుటూరు సహకార సంఘం చైర్మన్‌గా ఎన్నిక చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

డానిస్ ఫైబర్ టెక్నాలజీతో రోడ్ల నిర్మాణం : మంత్రి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రాష్ట్రంలోనే తొలిసారి బనగానపల్లె నియోజకవర్గంలో అధునాతన రహదారుల నిర్మాణ పనులకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి శ్రీకారం చుట్టారు. శుక్రవారం బనగానపల్లె నియోజకవర్గ సంజాముల మండలంలో ముదిగేడు, సంజాముల మధ్య దానిష్ ఆస్ఫాల్ట్ రీ ఇన్ఫోర్సింగ్ టెక్నాలజీతో పైలెట్ ప్రాజెక్టు కింద నిర్మించతలపెట్టిన రెండు వరుసల రహదారి నిర్మాణ పనులను రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి లాంచనంగా ప్రారంభించారు. రహదారి నిర్మాణంలో తారు, అరమిడ్, పాలియోలెఫిన్ అనే ఫైబర్లు కలిపి బిటమిన్ తయారు చేసే టెక్నాలజీ, దాని నాణ్యతా ప్రమాణాల గురించి డెన్మార్క్ ప్రతినిధులు, అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ప్రయోగాత్మకంగా డానిస్ ఆస్ఫల్ట్ రీ-ఇన్ఫోర్ సింగ్ టెక్నాలజీ వినియోగిస్తూ డ్యానిస్ ఫైబర్ టెక్నాలజీతో నిర్మించిన రోడ్లు సుదీర్ఘ కాలంగా మన్నిక ఉంటాయన్నారు. తరచూ గుంతలు పడే అవకాశాలు తక్కువగా ఉంటాయని, భారీ వర్షాలు వరదలు వచ్చినప్పుడు ఈ రోడ్లు తట్టుకోగలమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్ బీ శాఖ ఈఎన్సీ రామచంద్ర, ఎన్డీబీ సీఈ ఎంవిఆర్ వివేకానందరెడ్డి, ఆర్ అండ్ బీ ఎస్సీ మహేశ్వర్ రెడ్డి, ఈఈ శ్రీధర్ రెడ్డి, డీఈ సుధాకర్, డెన్మార్క్ సంస్థ ప్రతినిధులు మైఖేల్, డేవిడ్, జోస్ సెబాస్టియన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని నగళ్ళపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ న్యాంతుల్లా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా మెనూ ప్రకారంగా అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దావుద్ పాల్గొన్నారు.

బ్యాంకింగ్ ఉద్యోగాలపై అవగాహన

విశాలాంధ్ర-పాణ్యం: స్థానిక శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బ్యాంకింగ్ ఎగ్జామ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. బ్యాంకింగ్ పరిశ్రమ అద్భుతమైన ఉద్యోగ భద్రత మరియు వృత్తిపరమైన వృద్ధికి అనేక మార్గాలతో ఎంట్రీ-లెవల్ పదవుల నుండి ఎగ్జిక్యూటివ్ పాత్రల వరకు విస్తృత శ్రేణి కెరీర్ అవకాశాలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు బ్యాంకింగ్ రంగంలో ఉన్న పిఓ, క్లర్క్ తెలుగు ఉద్యోగాలకు సంబంధించినటువంటి అవగాహనను స్థానిక నంద్యాల బ్రాంచ్ మేనేజర్ వెంకటేష్, చీఫ్ మేనేజర్ నవీన్, ఆర్బిఓ శ్రీధర్, విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్కరూ సాఫ్ట్వేర్, మల్టీ నేషనల్ కంపెనీస్ తదితర వాటితోపాటు బ్యాంకింగ్ రంగంలోనూ రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నాగరాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని తరలిస్తే ప్రజా ఉద్యమమే..

విశాలాంధ్ర-డోన్ : డోన్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని అణువు కానీ చోటుకు తరలిస్తే ప్రజా ఉద్యమం తప్పదని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు వి.సుంకయ్య హెచ్చరించారు. ప్రజలకు అనుకూలమైన ప్రదేశంలోనే సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం దగ్గర సబ్ రిజిస్టార్ తో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా తరలిస్తే అడ్డుకుంటామని తెలిపారు. అనంతరం డాక్యుమెంట్ రైటర్స్ ఏర్పాటుచేసిన నిరసన శిబిరం దగ్గర మద్దతు తెలిపి మాట్లాడారు. అనంతరం ఎల్ఐసి కార్యాలయంలో దగ్గర రాస్తారోకో నిర్వహించారు. సందర్భంగా కె.రామాంజనేయులు, ఎన్.రంగ నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు, డోన్ మున్సిపల్ కౌన్సిలర్ పి.సుంకయ్య మాట్లాడుతూ డోన్ ప్రజలకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకేచోట ఉండడం వలన వారి పనులు పూర్తి చేసుకుని గమ్యం సకాలంలో చేరుకుంటామని భావన ప్రజల్లో ఉందన్నారు. సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం పట్టణ శివారు తరలిస్తే ప్రజల్లోస్థానిక ఎమ్మెల్యే జయ సూర్య ప్రకాష్ రెడ్డిపై చెడు అభిప్రాయం వచ్చేలా ప్రభుత్వ అధికారుల వ్యవహార శైలి ఉందని వారన్నారు. ప్రజలకు అనుకూలమైన పట్టణ నడిబొడ్డున షాదిఖానా పక్కన దాదాపు కోటి రూపాయలతో నూతన భవనాన్ని నిర్మించారన్నారు. ఆ భవనం అయితే ప్రజలకు అనుకూలంగా భద్రతవరంగా బాగుంటుందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారని వారు తెలిపారు. డోన్ ఎమ్మెల్యే జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రజలకు సౌకర్యవంతమైన ప్రదేశంలో రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు చేయాలని చెప్పినా పట్టించుకోని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులపై చర్యలు తీసుకో వాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కార్యాలయం తరలింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. డోన్ పట్టణ కార్యదర్శి మోట రాముడు, డోన్ మండల కార్యదర్శి బి.నారాయణ, డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్, ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు రణత్ యాదవ్, డోన్ పట్టణ సహాయ కార్యదర్శి ఎన్‌కె రామ మోహన్, చేతి వృత్తిదారుల జిల్లా కార్యదర్శి రామ్మోహన్, ఏఐవైఎఫ్ కార్యదర్శి పృధ్వీ కుమార్, మహిళ సమాఖ్య నాయకులు అమృత రెడ్డి, ఏఐవైఎఫ్ డోన్ అధ్యక్షుడు హరిక్రిష్ణ, రాఘవేంద్ర పాల్గొన్నారు.

అత్యవసరమైన మందులను నిల్వ ఉంచాలి : సీపీఐ

విశాలాంధ్ర - నంద్యాల: బేతంచర్ల పట్టణంలోని శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాలను అభివృద్ధి చేయాలని డీసీహెచ్ఓ జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ లలిత, వైద్యులు సాగరిక, వెంకటేశ్వర్లుకి స్థానిక వైద్యశాల నందు సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ వినతి పత్రాన్ని అందజేసి అనంతరం మాట్లాడుతూ మండల ప్రజలకు అత్యవసరమైన గుండెపోటు, పెరాలసిస్, మందులను శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో నిల్వ ఉంచాలని, వర్షాకాలంలో పొలాల్లో పనిచేసుకునే రైతులు, వ్యవసాయ కూలీలు ప్రమాదవశాత్తు పాముకాటుకు గురయ్యే ప్రమాదం ఉందని ముందు జాగ్రత్తగా ఏ ఒక్కరి ప్రాణం నష్టం జరగకుండా అవసరమైన మందులను నిల్వచేసి, కుక్కకాటుకు సరిపడ టీకాలను అందుబాటులో ఉంచాలని, పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు రవాణా ఖర్చులతో అత్యంత భారమైన పోస్టుమార్టంను బేతంచర్ల ప్రభుత్వ వైద్యశాలలోనే నిర్వహించాలని కోరారు.

ఏరాసు ప్రతాపరెడ్డి ఇంటిపై దాడి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఆత్మకూరులో మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి ఇంటిపై ఎమ్మెల్యే బుడ్డా వర్గీయులు దాడి చేశారు. కేంద్ర ఎడీబీపీ పథకానికి సంబంధించిన ఎంపీ బైరెడ్డి శబరి కార్యక్రమానికి హాజయ్యేందుకు రాగా, ఏరాసు గో బ్యాక్ అంటూ బుడ్డా వర్గీయులు ఏరాసు ఇంటిపై దాడికి పాల్పడ్డారు. ఎమ్మెల్యే బుడ్డా అనుమతి లేకుండా రావడంపై బుడ్డా వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ బైరెడ్డి శబరిని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వర్గీయులు అడ్డుకున్నారు. మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి గో బ్యాక్, గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ వాహనాలపై, ఇంటిపై దాడికి పాల్పడ్డారు. ఏరాసు ఇంటి కిటికీ అద్దాలు పగులగొట్టారు. ఎంపీ బైరెడ్డి శబరితో, ఏరాసు ప్రతాపరెడ్డితో ఆత్మకూరు డీఎస్పీ రామాంజినాయక్ చర్చలు జరిపి ఏరాసు ప్రతాపరెడ్డిని ఆత్మకూరు నుంచి పంపించి వేశారు.

ఇంటికే పరిమితం చేసిన వైసీపీకి బుద్ధి రాలేదు : మంత్రి

- కూటమిది వికసిత్ పాలన
- అభివృద్ధిని అడ్డుకుంటున్న జెడ్పీ చైర్మన్
- రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: వైసీపీ ప్రభుత్వంలో విధ్వంస పాలన జరిగిందని ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా అప్పటి నేతలకు నాయకులకు బుద్ధి రావడం లేదని రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంతో కూడిన వికసిత్ పాలన అందిస్తున్నా వైసీపీ నేతలు విమర్శించడం విడ్డూరంగా ఉందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభిం చారు. అంతకుముందు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి మండల టిడిపి అధ్యక్షులు మూలే రామేశ్వర రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వర్ రెడ్డి, నాయకులు గూలి నాగేశ్వర్ రెడ్డి, గొంగటి హుస్సేన్ రెడ్డి,నంద్యాల ప్రసాద్, గొంగటి చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణ రంగారెడ్డి తదితర నేతలు ఘన స్వాగతం పలికారు. టిడిపి నాయకులు కార్యకర్తలతో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీగా తరలివచ్చురు. రూ.40 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆర్టిసి బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన సభలో మంత్రి బీసీ మాట్లాడుతూ 2019 నుండి 24 వరకు 151 సీట్లతో వైసీపీ విధ్వంస పాలన సాగించడంతోనే ప్రజలు ఐదు తీసేసి 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్మి కూటమి ప్రభుత్వానికి 164 సీట్లు ఇచ్చి 94 శాతం స్ట్రైక్ రేట్ ఇచ్చారన్నారు. 11 సీట్లకు పరిమితం చేసిన వైసీపీ నాయకుల ధోరణి మారకపోవడం గమనర్హమన్నారు. మాటిచ్చి తప్పడం తమ ప్రభుత్వ విధానం కాదని సూపర్ సిక్స్ పథకాలలో ఇప్పటికే పింఛన్లు పెంచడం, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అమలు చేశామని త్వరలోనే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వ పాలన అభివృద్ధి పరుగు పెడుతున్నదని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రజలు ఇంటికి పరిమితం చేసిన పాద యాత్ర చేపడతానన్నడం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హత వైసీపీకి లేదన్నారు. వైసీపీ పాలనలో పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు పారిపోయాయని తమ ప్రభుత్వంలో పరిగెత్తుకుని వస్తున్నాయని తెలిపారు. 8 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, డీఎస్సీ నియామకాలు త్వరలో ఉంటాయని, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ త్వరలో ఇస్తామని తెలిపారు. రాజధాని అమరావతిని కట్టి చూపిస్తామని, పోలవరాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. జెడ్పీ చైర్మన్ తీర్మానాలు ఇవ్వకుండా అభివృద్ధికి అడ్డుకుంటున్నారని, అవినీతి అక్రమాలు చేసిన ఘనత ఆయనదేనని తెలిపారు. సిమెంట్ ఫ్యాక్టరీలను ఉపయోగించుకొని వనరులను కాజేసిన ఘనత వారికే దక్కుతుందన్నారు. పెట్నికోట గ్రామపంచాయతీ తీర్మానం ఇవ్వకుండా అభివృద్ధిని జెడ్పీ చైర్మన్ అడ్డుకుంటున్నారని విమర్శించారు. వైసీపీ పాలనలోని అవినీతి అక్రమాలను బయటకి తీస్తానని హెచ్చరించారు. మండల ప్రజల ఆదర అభిమానాలను ఎప్పటికీ మరువలేనని నాయకులు కార్యకర్తలు కష్టపడి మండలం నుండి టిడిపికి మంచి మెజార్టీ అందిం చారని మీ రుణం అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసి తీర్చుకుంటానని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతోనే తనకు మంత్రి పదవి వచ్చిందని తెలిపారు. ఏడాది కాలంలోనే కోటి 40 లక్షల రూపాయలతో మండలంలో అభివృద్ధి పనులు చేశామని, రాబోయే నాలుగేళ్లలో మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. నాయకులు జయలక్ష్మి రెడ్డి, వివేక్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, వేణు యాదవ్, వెంకటేష్, ఇటికాల శివారెడ్డి, అందే రాము పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను నిరూపించాలి.. నిరూపిస్తే దేనికైనా సిద్ధమే

- ఎమ్మెల్యే తనపై చేసిన వ్యాఖ్యలను నిరూపించాలి, నిరూపిస్తే దేనికైనా సిద్ధమే
- నోటికి వచ్చిన అబద్ధాలు చెప్తే ఊరుకునే వారు ఎవరు లేరు
- అహోబిలంలో టోల్ గేట్ ధరల బోర్డు ఎందుకు పెట్టలేదు
- మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : అహోబిలంలో రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తనపై ఆరోపణలు చేశారని వాటిని సాక్షాధారాలతో నిరూపిస్తే తాను దేనికైనా సిద్ధమని మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన అహోబిలంలో విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ అహో బిలం టోల్గేట్ రూ.20 లక్షల టెండర్ సవాల్‌కు రూ.25 లక్షలు రాయబారం పంపించారన్నావు, ఎవరైనా నమ్మే మాటలేనా అన్నారు. మా ప్రభుత్వంలో ఇదే టెండర్ రూ.40 లక్షలకు పలికిందని, గత సంవత్సరం రూ.19.60 లక్షలకు పలికిందని, ఇప్పుడు రూ.20.30 లక్షలకు టెండర్ పల కడం జరిగిందన్నారు. నువ్వు నిజాయితీగా ఉంటే టెండర్ పెరుగుతుందని, మరి ఇంత తక్కువకి ఎందుకు పలికిందో, ప్రభుత్వ ఆదాయానికి ఎందుకు నష్టం వచ్చిందో చెప్పాలన్నారు. ఇప్పుడు పాడిన ఇదే టెండర్లను రూ.45 లక్షలకు పాడి మీ ప్రభుత్వానికి తాను ఆదాయం తీసుకొస్తానని, అందుకు నీవు సిద్ధమేనా అన్నారు. అహోబిలంలో జరిగే ఘన కార్యాలన్ని భక్తులు సోషల్ మీడియాలో పెడుతుంటే మీకు కనపడ్డం లేదా అని ప్రశ్నించారు. రూ.45 లక్షల టెండర్ పాడినప్పుడే టోల్గేట్ రూ.150 వసూలు చేశారని, ఇప్పుడు రూ.20 లక్షలు టెండర్ పోతే టోల్గేట్ రూ.75 వసూలు చేయాలని మరి ఎంత వసూలు చేస్తున్నారని ప్రశ్నించారు. గేటు ధరల బోర్డు ఎందుకు ఎందుకు పెట్టలేదు అన్నారు. నోటికొచ్చిన అబద్ధాలు మాట్లాడుతుంటే చూస్తూ ఊరుకొనే వారు ఎవరు లేరన్నారు. గడిచిన 13 నెలల్లోనే మీరు చేసే ధర్మ పాలన చూసి ప్రజలకు కళ్ళు బైర్లు కమ్మాయన్నారు. ఇంకొన్నాళ్ళు ఓపిక పట్టుకోండి మీరు చేసిన వాటికి ఆధారాలు, చెప్పిన వాటికి సమాధానాలు అన్ని వస్తాయ న్నారు. నిరుద్యోగ భృతి ఎక్కడా, మహిళల ఫ్రీ బస్సు, ఆర్థిక భరోసా ఎక్కడా, అన్నదాత సుఖీభవ ఎక్కడా వీటి గురించి ఎందుకు మాట్లాడడం లేదు. ఆళ్ళగడ్డలో ప్రతి సంవత్సరం 5 వేల ఉద్యోగాలన్నావు ఎక్కడ అని ప్రశ్నించారు. చికెన్ వ్యాపారులను మీ అనుచరులు బెదిరించి కమిషన్ల కోసం ఇబ్బందులు పెడుతుంటే వారు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసింది వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. 60-40 కమిషన్ అని మాట్లాడావని ఒక్కసారి ఆ రాయబారిని చూపెట్టాలన్నారు. కౌన్సిలర్ గొట్లురు సుధాకర్ రెడ్డి, విజయ మిల్క్ డైరీ డైరెక్టర్ గంగుల విజయసింహారెడ్డి, మండల ఉపాధ్యక్షులు నాసారి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, శనివారం 05, జూలై 2025

9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేసి, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కార్మిక చట్టాలు అమలు చేయాలని, అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని అమలు చేయాలని ప్రధాన డిమాండ్లతో కేంద్ర కార్మిక సంఘాల తలపెట్టిన జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని నాయకులు కోరారు. శుక్రవారం కర్నూలు నగరంలోని సలాంఖాన్ భవన్లో ఉద్యోగ కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు, మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న బిజెపి కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండకడుతూ 7వ తేదీన స్కూటర్ ర్యాలీలను, 9వ తేదీ జరుగు సార్వత్రిక సభను జిల్లాలో పెద్ద ఎత్తున ఉద్యోగ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు ఎం. బత్కన్న, ఐఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శి సురేష్ నాయక్, ఏఐయుటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నాగన్న, హాజరై ప్రసంగించారు. ఎల్ఐసి యూనియన్ నాయకులు సునీల్ కుమార్ రమేష్ ఎస్డ బ్యూఎఫ్ నాయకులు రాయుడు, బిఎస్ఎన్ఎల్ నాయకులు రమణ, ఏఐటీయూసీ నగర నాయకులు బి.వెంకటేష్, రామాంజ నేయులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పుల్లగం మద్దిలేటి, మెడికల్ నాయకులు నూర్ బాష, బీమన్న, ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూని యన్ నాయకులు ఈశ్వర్ కృష్ణారెడ్డి, ప్రభాకర్, మహమూద్, నల్లన్న, అబ్దుల్ దేశాయ్ పాల్గొన్నారు.

సీతారామరాజు స్ఫూర్తితో సేవలు చేద్దాం : జిల్లా ఇంచార్జీ కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : పోరాట యోధులు స్వాతంత్ర సమరయోధుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ప్రజలకు సేవలు చేయాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్.బి.నవ్య అల్లూరి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా యువజన సంక్షేమ శాఖ - సెట్కూరు మరియు గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన అల్లూరి సీతారామ రాజు జయంతి వేడుకల సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ బి.నవ్య మాట్లాడుతూ అల్లూరి సీతా రామరాజు జన్మదినం సందర్భంగా పోరాట యోధుడు, స్వాతంత్ర సమరయోధుడుకి ఘనంగా నివాళులు అర్పించుకోవడం మన బాధ్యత, ఆయన స్ఫూర్తితో మనం దేశభక్తిని మరింత పెంచుకోవడం, దేశ ప్రజలకు సేవ చేయడం మన కర్తవ్యం అన్నారు. గిరిజన సంఘం నాయకులు గిరిజనుల పట్ల జరుగుతున్న అసమానతలను తెలిపారు. వాటిని దృష్టిలో పెట్టుకొని సరిచేసే చర్యలు చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు. మన జిల్లాలో ఉన్న ట్రైబల్ గ్రామాలకు మౌలిక వసతులు, కావలసిన త్రాగు నీరు, రోడ్లు, కరెంటు తదితర సమస్యలను జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చేస్తూ ఉండడం జరుగుతుందని ఇంకా మిగిలిపోయినవి ఏవైనా ఉంటే వాటిని కూడా జిల్లా అడ్మినిస్ట్రేషన్ అత్యంత ప్రాముఖ్యతను ఇచ్చి పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, సెట్కూర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్, ఇన్చార్జి ట్రైబల్ ఆఫీసర్ కొండయ్య, కలెక్టరేట్ ఏవో శివ రాముడు, టూరిజం అధికారి విజయ, సివిల్ సప్లై డైరెక్టర్ మహేష్ నాయుడు, తహశీల్దార్ రమేష్, కలెక్టరేట్ సూపరిన్డెంట్లు గోవింద్ సింగ్, వెంకటేశ్వర్లు, శ్రీనాథ్, ఇంద్రాణి, ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు ఎరుకల రాజు, కుశలన్న, హరి, ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రామరాజు, చంద్రప్ప, వెంకటేష్, లంబాడ సంఘం నాయకులు యోగేష్ నాయక్, శంకర్ నాయక్, కైలాష్ నాయక్‌లు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: నేడు లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా సేవాధికారి సంస్థ కార్యదర్శి ఎల్వి శేషాద్రి అన్నారు. న్యాయం కోసం ఏళ్ల తరబడి ఎదురుచూడకుండా సత్వర న్యాయం అందించాలనే ధ్యేయంతో సుప్రీంకోర్టు ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలతను నిర్వహించి కేసులను పరిష్కారం చేస్తుందన్నారు. ఉమ్మడి జిల్లాలో దాదాపు 16 లోక్ అదాలతో బెంచిలు ఏర్పాటు చేసినట్లు కేసుల పరిపారరం అయ్యే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కక్షిదారులకు జాతీయ లోకాదాలత్ ఎంతో మేలు చేస్తుందని సమయం వృధాకాకుండా, వివాదాలు పరిష్కారం జరిగి కక్షిదారులకు మానసిక ఒత్తిడి నుండి ఉప సవనం లబిస్తుందన్నారు.

14వ వార్డులో తొలి అడుగు కార్యక్రమం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్ : సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఏడాది పాలనలో టీడీపీ ప్రభుత్వం చేసిన మంచి పనులను కరపత్రాల ద్వారా శుక్రవారం ఇంటింటికి తిరిగి టీడీపీ అధ్యక్షులు సోహెల్, వార్డు కమిటీ సభ్యులు మల్లేష్, చంటి, ఆనంద్, రంజాన్, పెద్దయ్య, ఉసేని తదితరులు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో సంతోషం వ్యక్తం చేస్తూ ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలు హర్షం వ్యక్తం చేశారని తెలిపారు.

సంక్షేమాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - కోడుమూరు : కూటమి ప్రభుత్వం పాలనలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి వరుగులు పెడుతున్నాయని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ మైనార్టీ నాయకులు చిల్లబండ బాష తెలిపారు. కేడీసీఎంఎస్ చైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆదేశాల మేరకు మండలంలోని చిల్లబండ గ్రామంలో కూటమి ప్రభుత్వంలో మొదటి ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందజేసి, ప్రజలను వారికున్న సమస్యలపై ఆరా తీస్తూ డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు.

డీఏ, పీఆర్సీ బకాయిలు విడుదల చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: పెండింగ్‌లో ఉన్న డిఏ, 11వ పిఆర్సి బకాయిలను తక్షణమే చెల్లించాలని ఎంప్లాయిస్ యూనియన్ డిపో అధ్యక్ష, కార్యదర్శులు ఈవీఎం. రాజు, ఐఎస్‌వి రెడ్డిలు డిమాండ్ చేశారు. ఏపీ పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు శుక్రవారం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పత్తికొండ ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్క రించాలని డిమాండ్ చేశారు. ఎలక్ట్రిక్ బస్సు సర్వీసులకు ఆర్టీసీ ఉద్యోగులనే ఉపయోగించాలని, పాత బస్సు సర్వీస్‌లను తీసివేసి కొత్త బస్సులను ప్రవేశపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎస్ఎస్ రెడ్డి, లక్ష్మన్న, పవన్ కుమార్, జలీల్, వెంకటన్న, నాగేంద్ర, జయన్న, వీరన్న పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర - నందవరం: అభివృద్ధి, సంక్షేమం టీడీపీలోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన నందవరంలో పర్యటించారు. ముందుగా కేజీబీవీలో రూ.కోట్ల 25 లక్షలతో జూనియర్ కళాశాల నిర్మాణ భవనాలకు భూమి పూజ, జెడ్పిహెచ్ స్కూల్ ల్లో ఆగిపోయిన భవన నిర్మాణాన్ని పరిశీలించి, వడ్డే గోపాల్ ఇంటి దగ్గర రూ.10 లక్షలు, ఎస్సి కాలనిలో మరో రూ.10 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు, స్త్రీ శక్తి, ఉపాధి కార్యాలయాలను ప్రారంభించి, సుపరిపాలన తొలి అడుగులో భాగంగా బీసీ కాలని, పై గేరిలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ హయంలో ఆర్థిక దోపిడీతో రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో పడిందన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నారన్నారు. మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ పుష్పవతి, మండల కన్వీనర్ కాశీంవలి, సొసైటీ చైర్మన్ ధర్మపురం గోపాల్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు నాగ రాజుగౌడ్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ పుల్లయ్య, ప్రిన్సిపల్ శైలజా పాల్గొన్నారు.

సూపరిపాలనలో తొలిఅడుగులో మూడో రోజు

విశాలాంధ్ర - సి.బెళగల్: సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మూడోరోజు సి బెళగల్ మండలం ఈర్లదిన్నే గ్రామం నందు బూత్ నెంబర్ 14, 15లో బెళగల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ టీడీపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రైతు సంక్షేమం కింద అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాబోయే రోజుల్లో రూ.20 వేలు జమ చేయడం జరుగుతుందని నాయకులు తెలిపారు. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. టిడిపి నాయకులు పోలకల్ అమర్, ఈర్లదిన్నె టిడిపి నాయకులు వెంకటేశ్వరెడ్డి శీను, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

అలీ అక్బర్ పీర్ల దేవుళ్లకు కేజీ వెండి

విశాలాంధ్ర - ఆస్పరి : మండల కేంద్రంలో హిందూ, ముస్లిం అన్న భేదం లేకుండా కొలిచేవారికి కొంగుబంగారంగా విరాజిల్లుతున్న ఆలీ అక్బర్ పీర్ల దేవుళ్లకు మొహరం వేడుకల్లో భాగంగా స్థానిక వైసీపీ సీనియర్ నాయకులు దబ్బల నరసప్ప కుటుంబ సభ్యులు లక్ష పదివేలు విలువచేసే కేజీ వెండి తొట్టిల్లు ను ముల్లా సాబ్ ఆలీకి అందజేసి శుక్రవారం మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా స్థానిక పీర్ల చావిడిలో కొలువైన ఆలీ అక్బర్ పీర్ల దేవుళ్లకు దబ్బల నరసప్ప కుమారులు సింగిల్ విండో మాజీ సీఈఓ, వైసీపీ తాలూకా యూత్ అధ్యక్షులు దబ్బల అశోక్ నాయుడు, దబ్బల రాజశేఖర్ నాయుడు, బంధుమిత్రులు, కుటుంబ సమేతంగా మేళ తాళాలతో మలీద ముద్దలు, బెల్లం పాక, పూల సేహేరాలు, కేజీ వెండి తొట్టిల్లతో ఊరేగింపుగా పీర్ల చావుడికి చేరు కున్నారు. ఈ సందర్భంగా ముల్లా సాబ్ అలీ, గ్రామ పెద్దలు ఆయకట్ల కమిటీ వారి సమక్షంలో అలీ అక్బర్ పీర్ల దేవుళ్లకు వెండి తొట్టిల్లను అలంకరించారు. అనంతరం ప్రత్యేక ఫాతిహాలు, సదివింపులు నిర్వహించారు. ఈ వేడుకల్లో అశోక్ నాయుడు, రాజశేఖర్ నాయుడు, స్థానిక ముస్లిం మత పెద్దలు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

అల్లూరి పోరాట స్ఫూర్తి ఆదర్శం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: దేశ స్వాతంత్ర్య పోరాటంలో మన్యం వీరుడు, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పాత్ర ఎంతో కీలకమైందని ఆయన పోరాటస్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేసి బ్రిటీష్ వారిపై పోరాడారని వారిని స్మరించుకోవడం జాతి ఎప్పటికీ మరవకూడదన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల జీవితాలను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ వారిపై పోరాడి ప్రాణ త్యాగం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ రామక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : జిల్లాలోని దిన్నే దేవరపాడులోని అథెన పాఠశాలలో శుక్రవారం వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో 4, 5 తరగతుల విద్యార్థులు వృక్షాల ప్రాముఖ్యతను తెలిపే అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జి.విజయకుమార్, సెయింట్ జోసెఫ్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐశ్వర్య అమూల్యమైన సందేశానం విద్యార్థులకు అందించారు. అథెనా పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు జ్యోతి, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు పాల్గొ న్నారు.

ఆర్.ఖానాపురంలో పర్యటించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గూడూరు: మండలంలోని ఆర్ ఖానాపురంలో గ్రామంలో కోడుమూరు ఎమ్మెల్యే పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం టిడిపి మండల కన్వీనర్ జే సురేష్ తో కలిసి ఎమ్మెల్యే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అరాచక పాలనతో రాష్టం విధ్వంసం అయిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక సంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యకర్తల బాగోగులపై ప్రత్యేక శ్రద్ధ వహించారని, ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటూ ఆర్థిక అభివృద్ధికి టిడిపి నాయకత్వం పనిచేస్తుందని గుర్తు చేశారు. కానాపురం సర్పంచ్ మునుస్వామి, టిడిపి నేతలు మన్నెంకొండ, సుమన్ బాబు తదితరులు ఉన్నారు.

నాలుగో సెమిస్టర్ పీజీ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: క్లస్టర్ యూనివర్సిటీ-4 సెమిస్టర్ పీజీ ఫలితాలు రాయలసీమ యూనివర్సిటీ వీసీ, క్లస్టర్ యూనివర్సిటీ ఇంచార్జి వీసీ ఆచార్య వి.వెంకట బసవరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు శుక్రవారం విడుదల చేశారు. ఈ పరీక్షలు ఏప్రిల్ 15 నుండి 19 వరకు నిర్వహించామని, మొత్తం 51 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, వారందరూ ఉత్తీర్ణత సాధించారని క్లస్టర్ యూనివర్సిటీ డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ కె.నాగరాజ్ శెట్టి తెలిపారు. కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ కె.బాల సుబ్రమణ్యం పాల్గొన్నారు.

సుపరిపాలనకు తొలి అడుగు

విశాలాంధ్ర - కౌతాళం రూరల్ : పార్టీ అధికారం చేపట్టి సంవత్సరంలో అభివృద్ధికి తొలి అడుగు వేశామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అన్నారు శుక్రవారం ఉదయం మండల కేంద్రమైన కౌతాళంలో వీధి వీధి ఇంటింటికి తిరుగుతూ పార్టీ అందిస్తున్న సుపరిపాలనను ప్రజలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు. పార్టీ నాయకులు బాపూరం మోహన్ రెడ్డి, చన్నబసప్ప, కొటేష్ గౌడ్, కుంటున్న హాల్ దొడ్డన గౌడ్, సోమన్న, మంజు, చిరంజీవి, మైనార్టీ సెల్ నాయకులు రెహమాన్ పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్ల పంపిణీ

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మండల కేంద్రం, హెచ్.మురవణి ఆరోగ్య కేంద్రాలలో మెడికల్ ఆఫీసర్ రవిచంద్ర కుమార్, డాక్టర్ ఫిర్దోస్ ఆధ్వర్యంలో శుక్రవారం పేద క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్, పిపిఎం ఉమాపతి మాట్లాడుతూ హెల్త్ సెంటర్ స్టాఫ్ సౌజన్యంతో పేద క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకారమును గత ఐదు నెలలుగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున నెలకు సరిపడా పోషకాహార కిట్లను ఇలా ఆరు నెలల పాటు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు బాబురాజు, భాస్కర్, శ్రీధర్ ,కిషోర్ కుమార్, సిహెచ్ఓ ఆది నారాయణ, జి.సుశీల, పిహెచ్ఎన్, లక్ష్మీనరసమ్మ, శ్రీదేవి ఫార్మసిస్ట్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా ముఖ్యమంత్రి సహాయ నిధి

విశాలాంధ్ర - కౌతాళం రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకతీతంగా నిరుపేద ప్రజలకు వైద్య సేవల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ రాఘవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రూ.2,87,409 లక్షలను బాధితులకు పంపిణీ చేశారు. తుంగభద్ర ప్రాజెక్టు చైర్మన్ టిప్పు సుల్తాన్, యువ నాయకులు సతీష్ నాయుడు, సురేష్ నాయుడు, చావడి వెంకటేష్, వరదరాజులు, శివ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128 జయంతి వేడుకలు సీఆర్ భవన్ నందు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బిసన్న అధ్యక్షత వహించగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లెనిన్ బాబులు పాల్గొని అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రిటిష్ వారు భారత దేశ ప్రజలను అనేక చిత్రహింసలకు గురి చేస్తూ ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులను బ్రిటీష్ వారు వేసే రోడ్డు పనులలో ఎలాంటి కూలి ఇవ్వకుండానే పనిచేయించుకుంటూ వారిని అనేక చిత్రహింసలకు గురి చేయడమే కాకుండా వారికి జీవితంలో భాగమైన అడవులను వారి నుంచి దూరం చేయడానికి అనేక చట్టాలు తీసుకుచ్చారన్నారు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా గిరిజనులను ఏకతాటిపైకి తెచ్చి వారిలో ఉన్న అనేక వ్యసనాలను మాన్పించి బ్రిటీష్ వారి పైన వీరోచితంగా పోరాడేందుకు వారికి విలువిద్యలు, తుపాకీ పేల్చడం లాంటి విద్యలు నేర్పించి మన్యం ప్రజలలో దేశభక్తిని రగిలించారన్నారు. బ్రిటిష్ దోపిడీ నుండి ప్రజలకు స్వేచ్ఛ కల్పించాలని కాంక్షించి 27ఏళ్ల వయసులోనే బ్రిటీష్ ముష్కరుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన వీరుడు అల్లూరి సీతారామరాజు అని అలాంటి వీరుని ఆదర్శంగా తీసుకొని నేడు దేశంలో జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా, సమాజంలో జరుగుతున్న అనేక రుగ్మతలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని అప్పుడే ఆయనకు నిజమైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, నగర నాయకులు శ్రీకాంతు అఖిల్, రవి, ప్రభాకర్, ప్రసాదు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - కోడుమూరు: డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న రూ.6400 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.సోమన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామిలు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ చదువుతున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దీవెన నిధులు రూ.6400 కోట్లు విడుదల చేయాలని, అయువగళం పాదయాత్రలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దు చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన ప్రభుత్వం నుంచి అందక కోర్సు పూర్తి చేసుకున్న ఉద్యోగాలకు వెళ్తున్న సర్టిఫికెట్లు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితిలు రాష్ట్రంలో ఉన్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.6400 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి అల్తాఫ్ బాష, మండల నాయకులు మహేంద్ర, శ్రీకాంత్,నంద కిషోర్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

వాటర్ బాడీస్‌లో ఆక్రమణలు ఉండకూడదు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: హై కోర్ట్ ఆదేశాల మేరకు వాటర్ బాడీస్‌లో ఆక్రమణలు ఉండకూడదని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నీటి వనరులు, చెరువుల ఆక్రమణలకు సంబంధించి జిల్లా స్థాయి వాచ్ డాగ్ కమిటీ సమావేశాన్ని ఇంచార్జీ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఆదోని, కోసిగి, సి.బెళగల్, కోడుమూరులో ఆక్రమణలను గుర్తించడం జరిగిందన్నారు. వాటర్ బాడీస్ ఆక్రమణలపై హై కోర్టులో పిల్ ఉందని, ఇందుకు సంబంధించి ఎప్పటికపుడు నివేదిక పంపాల్సి ఉంటుందని, అందువల్ల ఇందుకు సంబంధించి తీసుకున్న చర్యలపై నివేదిక పంపాలని ఇంచార్జి కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వాటర్ బాడీస్‌లో గుడిసెలు వంటి తాత్కాలిక ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గుడిసెలు వేస్తున్న సమయంలోనే ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండి, వాటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఆక్రమణ లకు సంబంధించి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్పొరేషన్, మున్సిపాల్టీ, పంచాయతీలలో నీటి వనరులున్న ప్రాంతాల్లో భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకూడదని ఇంచార్జ్ కలెక్టర్ డీపీఓ, మున్సిపల్ కమిషనర్‌లను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, సర్వే ఏడి మునికన్నన్, కర్నూలు అర్బన్ తహశీల్దార్ రవి, కర్నూలు రూరల్ తహసిల్దార్ రమేష్, సి.బెళగల్ తహసీల్దార్ వెంకటలక్ష్మి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పత్తి కొండ ఆర్డీవో భరత్ నాయక్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికురాలు పదవీవిరమణ

విశాలాంధ్ర - కర్నూలు : కర్నూలు నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలోని ఒకటో డివిజన్లో పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా 42 ఏళ్ల పారిశుద్ధ్య సేవలను అందించి గత నెల 30న పదవీవిరమణ పొందిన ఇ.లక్ష్మీ కాంతమ్మ శుక్రవారం ఎస్ఎస్ ఫంక్షన్ హాలులో సన్మాన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మాణ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల నడుమ జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పులగం మద్దిలేటి, ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్లు హాజరై సన్మాన గ్రహీతను పూలమాలలు, శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీవిరమణ అనేది సహజమన్నారు. మనిషి జీవితంలో ప్రభుత్వ ఉద్యోగం రావడం ఒక అదృష్టం అయితే, సుదీర్ఘంగా ఉద్యోగ సర్వీసును కొనసాగించి, పదవీ విరమణ పొందడం భగవంతుని వరమన్నారు.లక్ష్మీ కాంతమ్మ ఆయురారోగ్యాలతో, పూర్ణఘతో జీవించాలని, పదవీ విరమణ అనంతరం ఆమెకు రావలసియున్న పదవీ విరమణ ప్రయోజనాలు గ్రాట్యుటీ, పెన్షన్ ప్రభుత్వం నుండి త్వరగా మంజూరయ్యేలా కార్మిక సంఘం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ యూనియన్ సభ్యులు పి.బాలరాజు, ఎం.వెంకటేశ్వర్లు, ఎం.సాయి, కుర్మన్న, గంగారం, ముకుందా, రాధమ్మ, సువార్తమ్మ సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - కోడుమూరు : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ పాలనలో చేనేత కార్మికులకు తీరని అన్యాయం జరుగుతోందని, చేనేత రంగంలోని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.మాధవ స్వామి కోరారు. శుక్రవారం చేనేత కార్మికులతో కలిసి జిల్లా కేడీసీఎంఎస్ చైర్మన్ డి.విష్ణువర్దన్ రెడ్డికి చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక బీసీ కాలనీ, గొల్ల వీధిలలో కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా టిడిపి నాయకులు నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంనకు కర్నూలు కేడిసిఎంఎస్ చైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాధవస్వామి కార్మికులతో కలిసి చేనేత రంగంలోని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను విష్ణువర్దన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరించాలని ఆయన టిడిపి నాయకులను కోరారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సాబీర్ బాష డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శుక్రవారం పత్తికొండ ఆర్డిఓ కార్యాలయం ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ విద్యార్థులు తమ చదువులను పూర్తిచేసుకుని సర్టిఫికెట్లు తీసుకోకుండా నిరుత్సాహంతో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రూ.6400 కోట్లను తక్షణమే చెల్లించి, పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువ గళం పాదయాత్రలో విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చి మరచిపోయారని, ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శివ, పట్టణ సహాయ కార్యదర్శి వినోద్, నాయకులు మోహన్, రంగస్వామి, రవి, లోకేష్, హరీష్, భూషి తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు అభివృద్ధే లక్ష్యం: కర్నూలు ఎంపీ

విశాలాంధ్ర -చిప్పగిరి: ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా టిడిపి ప్రభుత్వం పని చేస్తుందని కర్నూలు జిల్లా పార్లమెంట్ సభ్యులు బస్తి పాటి నాగరాజు, జిల్లా టీడీపీ అధ్య క్షులు పాలకుర్తి తిక్క రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా టిడిపి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని మండల కన్వీనర్ షేక్షావల్లి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కరెడ్డితో పాటు, కర్నూల్ పార్లమెంటు సభ్యులు బస్తి పాటి నాగరాజు, ఆలూరు నియోజకవర్గం నూతన పరిశీలకులు, అనంతపురం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పూల నాగరాజు, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజు, కర్నూలు జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్క రెడ్డి మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తలు నాయకులు ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కష్టపడి వచ్చే ఎన్నికల్లో ఆలూరు నుండి ఎమ్మెల్యేని కచ్చితంగా గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి మాజీ జెడ్పిటి సభ్యులు ఏరూరు మీనాక్షి నాయుడు, దేగల హాల్ సర్పంచ్ నీలకంఠ, చిప్పగిరి ఎంపీటీసీ సభ్యురాలు ఎల్లంకి రజిని, టీడీపీ ప్రజా ప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శనివారం 05, జూలై 2025

నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో శుక్రవారం స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నియోజకవర్గంలోని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విజన్ యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రజలను భాగస్వామ్యం చేసి, వారి అవసరాలను గుర్తించి ప్రభుత్వం భవిష్యత్తు ప్రణాళికను రూపొందించనుందన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ప్రణాళికతో అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. తహసిల్దార్, ఎంపీడీవోలు ఒక బృందంగా ఏర్పడి ఆయా మండలాల్లో అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అభివృద్ధి విషయంలో అధికారులకు పూర్తి స్వేచ్ఛనిస్తున్నానని ఎవరు అడ్డం వచ్చినా నా దృష్టికి తీసుకుని రావాలన్నారు. తాను గతంలో టూరిజం మంత్రిగా ఉన్న సమయంలో ఆళ్లగడ్డ శిల్పాలకు జియో ట్యాగ్ చేయడం జరిగిందన్నారు. వ్యవసాయానికి సంబంధించి వర్షాలు పడని ప్రాంతాలను, వర్షాలు పడే ప్రాంతాలను గుర్తించి అగ్రికల్చర్, ఇరిగేషన్ అధికారులు కలిసి రైతులకు సాగు చేసే పంటలపై అవగాహన కల్పించాలన్నారు. ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో 100 పడకల ఆసుపత్రికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అంతకంటే ముందుగా ట్రామా సెంటర్‌ను ఏర్పాటు చేయవలసి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, అన్ని మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

బస్సుల్లేక అవస్థలు పడుతున్న ప్రజలు

కర్నూలుకు వెళ్లాలంటే పడిగాపులు తప్పదు

విశాలాంధ్ర-హొళగుంద: కర్నూలు నుండి రోజు మధ్యాహ్న 3 గంటలకు బయలుదేరి రాత్రి 7 గంటలకు హొళగుందకు నైట్ హాల్ట్ చేసే బస్సు లేక ప్రజలు తీవ్ర అవస్థలుపడుతున్నారు. తెల్లవారు జామున 5 గంటలకు హొళగుంద నుండి బయలుదేరి కర్నూలుకు 9 గంటలకు వెళ్లే బస్సు లేక ప్రభుత్వ, ప్రైవేట్ పనులకు వెళ్లాలంటే కష్టంగా మారిందని ప్రజలు వాపోయారు. మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి సరైన సమయంలో బస్సు లేక గంటల కొద్ది పడిగాపులు కాసి, కర్నూలుకు వెళుతున్నామని ప్రజలు శుక్రవారం తెలిపారు. రాత్రివేళల్లో కర్నూలు నుండి వచ్చే బస్సు ద్వారా దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి, ఎల్లార్తి షేక్షావలి, షాషావలి దర్గా దర్శనం కోసం వచ్చే భక్తులు ప్రయాణించేవారు. బస్సు సక్రమంగా నడవక విద్యార్థులు, అదనపు వైద్య చికిత్స కోసం కర్నూలుకి వెళ్లే రోగులకు తిప్పలు తప్పడం లేదు. బస్సును రాత్రి వేళలో కాకుండా మధ్యాహ్నం పూట నడపడం వల్ల అనుకూలంగా లేదని ప్రజలు ఆశిస్తున్నారు. కర్నూలుకు ప్రయాణించాలంటే ఆలూరు, ఆదోని మీదుగా వెళ్లాలని ఇతర వాహనాలలో ప్రయాణించి గమ్యస్థానాలను చేరుకుంటున్నామని సర్పంచ్ డిఎస్ హెసనుల్లా అన్నారు. రోడ్డు సక్రమంగా ఉన్నప్పటికీ ఆర్టీసీ అధికారులు బస్సు నడపకుండా మధ్యలోనే ఆపివేసి ప్రజలకు ఇబ్బంది కలిగించారని సీపీఐ మండల కార్యదర్శి పెద్ద హేటమారెప్ప అన్నారు. రాత్రి వేళలో బస్సు ఉంటే రాకపోకలకు అనువుగా ఉంటుందని జిల్లా కలెక్టర్, రీజినల్ మేనేజర్, కూటమి నాయకులు, సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని వెంటనే బస్సు నడపాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. డిపో-1 మేనేజర్ ను వివరణ కోరగా రాత్రి వేళల్లో కాకుండా మధ్యాహ్నం వేళల్లో బస్సు నడుపుతున్నామని సమాధానమిచ్చారు. రాత్రివేళలో బస్సు నడపాలని కోరగా చూస్తామన్నారు.

టంగుటూరి శీనయ్యను పరామర్శించిన మంత్రి దంపతులు

విశాలాంధ్ర - బనగానపల్లె: టంగుటూరి శీనయ్యను పరామర్శించిన మంత్రి దంపతులు శుక్రవారం పరామర్శించారు. గత కొంతకాలంగా తీవ్ర వెన్నునొప్పితో బాధపడుతూ విశ్రాంతి తీసుకుంటున్న నంద్యాల జిల్లా టీడీపీ వాణిజ్య విభాగ శాఖ అధ్యక్షులు, ప్రపంచ మహాసభ ఆర్యవైశ్య సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరు శీనయ్యను శుక్రవారం కరెంట్ ఆఫీస్ వీధిలోని టంగుటూరి సీనయ్య నివాసంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, బీసీ ఇందిరారెడ్డి దంపతులు పరామర్శించి, ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల అబాండం తాండ (సుగాలి మెట్ట) నందు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ పలు రకాల సమస్యలతో వచ్చిన వారి నుండి అర్జీలను స్వీకరించి, ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి, నంద్యాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దుమావత్ స్వామి నాయక్, ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎంపీడీవో, ప్రభుత్వ అధికారులు, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు, కొట్టాల శివ నాగిరెడ్డి, కేసీ కెనాల్ చైర్మన్ చాబోలు ఇలియాజ్, గోవిందనాయుడు, మండ్ల గుర్రప్ప, మైనార్టీ నాయకులు గఫార్, గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

అపరిష్కృత సమస్యలపై ధర్నా

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: అపరిష్కృత తసమస్యలపై ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా రీజినల్ అధ్యక్షుడు రంగస్వామి అన్నారు. శుక్రవారం ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపో ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్‌ను రీజన్ అధ్యక్షులు రంగస్వామి మాట్లాడుతూ ప్రధాన సమస్యలు 2019లో సర్కిల్ అమలుపరచాలని. విలీనం కంటే ముందు ఉన్న విహెచ్ఎస్ సౌకర్యం కల్పించాలన్నారు. డిఏ బకాయిలు విడుదల చేయాలని, ఆరు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పదోన్నతులకు అనుమతులు ఇవ్వాలన్నారు. ఉచిత బస్సుకు ప్రయాణానికి కావలసిన కొత్త బస్సులను, సిబ్బందిని,ఏర్పాటు చేయాలని, అవుట్సోనింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్డ్ ఉద్యోగులకు గ్రజువిటీ చెల్లించాలన్నారు. ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, ప్రభుత్వం వెంటనే ఖాళీలను భర్తీ చేసి బస్సులు కొనుగోలు అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిపో కార్యదర్శి శ్రీనివాసులు, ట్రెజరర్ బసవరాజ్, యుఎల్ నరసయ్య, చంద్ బాష, ఆర్‌హెచ్ నాయక్ పాల్గొన్నరు.

ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: స్థానిక బీ క్యాంప్‌లోని ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసిన భారతీయ విప్లవకారుడు అల్లూరి సీతారామరాజు సేవలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐడిఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు వి.హరీష్ కుమార్ రెడ్డి, జిల్లా కన్వీనర్ మల్లేష్ కళాశాల అధ్యాపకులు రామకృష్ణ, సోమేశ్, మల్లికార్జున, మల్లేశ్, ఉల్గోజీ రావు, బాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: మండలంలోని కపటి గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు ఆదోని మండల బీజేపీ అధ్యక్షుడు ఉషారాజు 20 సిమెంట్ బస్తాలను విగ్రహ వ్యవస్థాపక నిర్వాహకులకు సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఉషా రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బహుజన రాజ్యాధికారం కోసం చేసిన త్యాగాలు సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు. అలాంటి మహనీయుడు మన గ్రామంలో విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో గర్వకారణమని తనవంతుగా 20 సంచుల సిమెంటును అందజేశారు. ఇంత గొప్ప కార్యక్రమానికి పూనుకున్న అంబేద్కర్ యువజన సంఘం సభ్యులకు అభినందనలు తెలినారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బిజెపి ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు రాజు, మరియు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గానమూర్తి, కేపి పాల్, థామస్, ప్రేమ్ రాజ్, రాజేంద్ర, విజయ్ కుమార్, గ్రామ బిజెపి నాయకులు వెంకటస్వామి, హనుమేష్, ప్రకాష్ గౌడు పాల్గొన్నారు.

మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర - హొళగుంద: మండల ఎమ్మార్పీఎస్ నూతనఅధ్యక్షుడిగ కేంచప్పను శుక్రవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, జిల్లా ఇంచార్జీలు, ప్రధాన కార్యదర్శులు, అధ్యక్షుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు జిల్లా ఇంచార్జ్ పులికుంట గోపి, రాష్ట్ర ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇంచార్జీ దుమ్ము వెంకటేశ్వర్లు, జిల్లా ఎంఎస్పీ అధ్యక్షులు సుభాష్, జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు రెడ్డి పోగు భాస్కర్, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు సమావేశం జరిగింది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.ఎమ్మార్పీఎస్ జెండాను ఎగర వేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుమ్ము వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండల ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడిగా కెంచప్ప ఎన్నికయ్యారని తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మల్లి, ఉపాధ్యక్షులుగా మహేష్, కార్యదర్శులుగా మహేష్, దేవప్ప, పకీరప్ప, ప్రధానకార్యదర్శిగ యహేన్, కోశాధికారిగా నాగేంద్ర, ప్రచార కార్యదర్శి గా హనుమంత రాజు కార్యవర్గ సభ్యులుగా లక్ష్మీకాంత, దావీదు, బీమా, బసలింగప్ప, అనుమప్పలు ఎన్నికయ్యా రు. మండల ఎంఎస్‌పి అధ్యక్షుడిగా దేవప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెంకటేష్, ఉపాధ్యక్షులుగా కల్లప్ప, తిమ్మప్ప, కార్యదర్శులుగా గోవర్ధన్, మల్లి, ఈరన్న, ప్రధాన కార్యదర్శిగా పెద్దకంచప్ప, కోశాధికారిగా బసప్ప ప్రచార కార్యదర్శిగా గోవిందు, శేషగిరిలు ఎన్నికయ్యారు. తిమ్మన్న, గిరప్ప, దానప్ప, బజార్ అప్ప, వెంకటేశులు కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

రాష్ట్ర పాలనపై మాజీ సీఎంకు విన్నపం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: రాష్ట్రంలో ప్రజా పాలన స్థానంలో కూటమి ప్రభుత్వం అరాచక పాలన రాష్ట్రంలో కొనసాగుతుందని గాడిన పెట్టేందుకు వైసీపీ ప్రభుత్వం తప్పనిసరి అని కోరుతూ తాడేపల్లిలోని వైసీపీ క్యాంప్ ఆఫీసులో ఆదోని మండలం వైసిపి సీనియర్ నాయకుడు ఆరెకల్ నాగరాజు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి సహకారంతో మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. ఆదోని నియోజకవర్గంలో గత వైసిపి ప్రభుత్వంలో సాయి ప్రసాద్ రెడ్డి అభివృద్ధికి చేసిన సేవలు వెలకట్టలేనిమన్నారు. కూటమి ప్రభుత్వంలో సామాన్య ప్రజలు,అధికారులు భయభ్రాంతులకు గురవుతున్నారని జగన్మోహన్ రెడ్డికి తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి స్పందిస్తూ వైసీపీ కార్యకర్త సామాన్య ప్రజలకు అండగా నిలుస్తూ ప్రజలకు భరోసానివ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. రాబోయేది వైసీపీ ప్రభుత్వమే కార్యకర్తలు అధైర్యపడవద్దని, ప్రతి ఒక్కరికి వైసీపీ పార్టీ అండగా నిలుస్తుందని విన్నవించినట్లు ఆరెకల్ నాగరాజు తెలిపారు.

మన్యం వీరుడి ధైర్యాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు దేశభక్తి, ధైర్యాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అన్నారు. శుక్రవారం నంద్యాల కలెక్టరేట్లో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతా రామ రాజు చిత్రపటానికి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ పూలమాలలు వేసి, పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసిన మహనీయుడన్నారు. ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం అన్నారు. తెలుగు జాతి పౌరుషానికి మన్యం వీరుడు అల్లూరి ఒక ప్రత్యేకంగా నిలిచాడన్నారు. డిఆర్వో రామునాయక్, పర్యాటక అధికారి, అల్లూరి సీతారామరాజు పుస్తక రచయిత సురేష్ తదితరులు పాల్గొన్నారు.

60 తులాల వెండి, 2 తులాల బంగారు చోరీ

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: పట్టణ పరిధిలోని లింగాల గ్రామంలో ఆభరణాలు చోరీకి గురయ్యాయి. రేవనూరు ఎస్సై భూపాలుడు తెలిపిన వివరాల మేరకు మండలం లింగాల గ్రామానికి చెందిన సయ్యద్ మహబూబి ఈనెల మూడవ తేదీన నంద్యాల బంధువులు ఇంటి దగ్గరికి ఇంటికి తాళం వేసి వెళ్ళింది. ఈ సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోకి చొ చొరబడి బీరువాను బద్దలు కొట్టి బీరువాలో ఉన్న 60 తులాల వెండి, రెండు తులాల బంగారు తీసుకెళ్లారు. ఈ విషయం సయ్యద్ మహబూబ్‌కి తెలియడంతో శుక్రవారం ఇంటికి చేరుకుని పోలీసులకు సమాచారం అందజేసింది. ఎస్ఐ భూపాలుడు ఆధ్వర్యంలో క్లోజ్ టీం గ్రామానికి చేరుకొని వేలిముద్రను సేకరించారు. దీనిపై బాధ్యతరాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భూపాలుడు తెలిపారు.

ప్రజల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం : మంత్రి

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : పార్టీలకతీతంగా రాష్ట్ర ప్రజల సంక్షేమ అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర మైనార్టీ శాఖామంత్రి ఎన్ఎండీ ఫరూక్, రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ తాతిరెడ్డి తులసి రెడ్డి అన్నారు. శుక్రవారం నంద్యాల మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోనున్న అబాండా తండా గ్రామంలో రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మార్క్ఫెడ్ చైర్మన్ తాతిరెడ్డి తులసిరెడ్డి గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాలలోని ప్రతి ప్రాంతానికి అభివృద్ధి చేసి - ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామని వారన్నారు.నంద్యాల నియోజకవర్గంలోని కొత్తపల్లె గ్రామ పంచాయతీలోని అబాండం తాండ (సుగాలి మెట్ట) నందు అబాండం తాండ టిడిపి అధ్యక్షులు, నంద్యాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్, టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుమావత్ స్వామి నాయక్ ఏర్పాటుచేసిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, మార్క్ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డిపాల్గొని ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అందిస్తున్న ప్రభుత్వం పట్ల ఆశీర్వాదం ఇవ్వాలంటూ ప్రజలను కోరారు. బంజారా ఆడబిడ్డలు సోదరులు చూపుతున్న అభిమానం, లబ్ధిదారుల ఆనందాన్ని చూసి మంత్రి ఫరూక్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు, కొట్టాల శివ నాగిరెడ్డి, నంద్యాల మండలం కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, కేసీ కెనాల్ చైర్మన్ చాబోలు ఇలియాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

మంత్రికి ఘన స్వాగతం : రాష్ట్ర మైనార్టీ సంక్షేమ అభివృద్ధి మంత్రి ఫరూక్, మార్కెట్ ఫెడ్ చైర్మన్ తులసి రెడ్డిలకు అబండా తండా బంజారులు అలాగే గ్రామ ప్రజలు పూలదండలతో పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. స్వామి నాయక్ ఆధ్వర్యంలోర్యాలీ నిర్వహిస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పటికీ పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా ఇంటి దగ్గరికి వచ్చి సమస్యలనుపరిష్కరించుకోవాలన్నారు. ప్రభుత్వాధికారుల దగ్గర చిన్నపాటి సమస్యలు ఉంటే అప్పటికప్పుడే పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు.

జీవాలకు నట్టల నివారణ మందు తాగించాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : గొర్రెలు మేకల పెంపకం దారులు వారి జీవాలకు తప్పనిసరిగా నట్టల నివారణ ముందు తాగించాలని ఆళ్ళగడ్డ డివిజన్ పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు రమణయ్య అన్నారు. శుక్రవారం మండలం లోని శెట్టివీడు గ్రామంలో నట్టల నివారణ ముందు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా సంవత్సరములో రెండు సార్లు నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తున్నారని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీడిపి నాయకులు, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, పశువైద్యాధికారి రవీంద్రారెడ్డి, ఏహెచ్ఏ షాహిదా, రైతులు పాల్గొన్నారు.

ఇంటింటికి సంక్షేమ సందేశం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని నంద్యాలకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యదర్శులు వెదుర్ల రామచంద్రరావు, ఏవిఆర్ ప్రసాద్ అన్నారు. నంద్యాల పట్టణం 15వ వార్డు టిడిపి ఇంచార్జీ ఎబినేజర్ ఆధ్వర్యంలో రెవిన్యూ క్వార్టర్స్ వీధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ నేతృత్వంలో ఏడాది కాలంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలను ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శులు వెదుర్ల రామచంద్ర రావు, ఏవిఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు ఏడాది పాలనపై కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించారు. టిడిపి నాయకులు బోయ రామకృష్ణ, మెగా నాగరాజు, వేణు, నాగేశ్వరావు, నంద్యాల అసెంబ్లీ ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షుడు పివీఎస్ ఉదయ్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథాలయ అధికారి సేవలు ఎనలేనివి - బీసీ రాజారెడ్డి

విశాలాంధ్ర-బనగానపల్లె : పట్టణ గ్రంథాలయాధికారి బషీర్ అహ్మద్ సేవలు ఎనలేనివని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు బషీర్ అహ్మద్ పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి హాజరై ప్రసంగించారు. పదవి విరమణ పొందిన బషీర్ అహ్మద్ గ్రంథాలయాధికారిగా బాగా పనిచేయడం జరిగిందని బిసి రాజారెడ్డి చెప్పారు. జిల్లా గ్రంథాలయ అధికారి ప్రకాష్ మాట్లాడుతూ గతంలో బనగానపల్లె పట్టణంలో సరైన వసతులు లేక గ్రంథాలయంలో ఇబ్బంది పడే వారిని అయితే బీసీ రాజారెడ్డి సహకారంతో బనగానపల్లె నడిగడ్డన గ్రంథాలయ నూతన భవనాన్ని అన్ని వసతులతో నిర్మాణం చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో బషీర్ అహ్మద్ కుటుంబ సభ్యులు, గ్రంథాలయ అధికారి రాఘవరెడ్డి, శ్రీరాములు, రామదాసు, ఇటిక్యాల శరత్ బాబు, అరుణ గీతామణ పాల్గొన్నారు.

పాఠశాల బస్సు కిందపడి చిన్నారి మృతి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని ఎంవీ నగర్‌లో శుక్రవారం విషాదకర సంఘటన చోటు చేసుకుంది. తల్లిదండ్రులు తమ చిన్నారిని పాఠశాలలో చేర్పించిన తొలిరోజే, చివరి రోజుగా మారిన ఘటన ఆళ్లగడ్డ పట్టణంలో చోటుచేసుకుంది. ఎంవీ నగర్‌లో నివాసముంటున్న శ్రీధర్, వనజ దంపతుల సంతానమైన హరిప్రియ (5)ను స్థానికంగా కోవెలకుంట్ల రోడ్డులో కీర్తన ప్రైవేట్ పాఠశాలలో చేర్పించారు. శుక్రవారం పాఠశాలలో తొలిరోజు పూర్తి చేసుకుని హరిప్రియ అదే పాఠశాలకు చెందిన బస్సులో ఎంవీ నగరంలోని సాయిబాబా గుడి వద్ద దిగింది. బస్సు దిగి బస్సు ముందు నుంచి ఇంటికి పోవడానికి వెళుతుండగా చిన్నారి బస్సును దాటకముందే డ్రైవర్ బస్సును కదిలించడంతో చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది. భుజానికి తగిలించుకున్న పుస్తకాల సంచితోనే చిన్నారి మృతి చెందడం అక్కడి వారిని కన్నీరు పెట్టించింది. ఒక క్షణం గడిచి ఉంటే చిన్నారి బస్సును దాటుకొని ఇంటికి క్షేమంగా చేరుకునేది. అంతలోనే బస్సు చక్రాల కింద చిన్నారి పడి మిగతాజీవిగా మారింది. పట్టణ సీఐ యుగంధర్, ఎస్సై నగీనలు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేతన దారుల జీవనోపాధి పెంచుతాం

విశాలాంధ్ర - వెలుగోడు : ఉపాధి హామీ కూలీలకు జీవనోపాధి కల్పించడమే ప్రభుత్వం లక్ష్యం అని సామాజిక తనిఖీ సంస్థ డైరెక్టర్ శ్రీకాంత్ అన్నారు. వెలుగోడు మండలంలోని అబ్దుల్లాపురము గ్రామ పరిధి నందు సామాజిక తనిఖీ సంస్థ పర్యవేక్షణలో ఎంపిడిఓ మధుసూదన్ రెడ్డి,ఎంఎన్ఆర్ ఇజిఎస్ ఎపిఓ నాగజ్యోతి సహకారం తో సామాజిక తనిఖీ బృందం, ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ అండ్ కమ్యూనికేషన్ బృందం గ్రామస్థాయిలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఐఇసి సోషల్ ఆడిట్ యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్క కుటుంబానికి వంద రోజులు పని కల్పించడం, ప్రతి ఒక్క కుటుంబం రోజువారి వేతనము రూ.307 చెల్లిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రఘు స్వామి రెడ్డి, రామకృష్ణ రెడ్డి, కృష్ణారెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ వెంగళరెడ్డి, మనోహర్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, పంచాయతీ సెక్రటరీ మహబూబ్ జిలాని, ఈసీలు రామేశ్వరరెడ్డి, శివ, డిఆర్పీలు రవికుమార్, మల్లికార్జున పాల్గొన్నారు.

వైభవంగా సుదర్శన జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో శుక్రవారం లక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. దిగువ అహోబిల అద్దాల మండపంలో ఉత్సవ మూర్తులైన ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలచార్యులు, అర్చక బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఎదుట సుదర్శన హోమం నిర్వహించారు. ఈ స్వాతి వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

హోమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గంగుల: దిగువ అహోబిలంలో జరుగుతున్న స్వాతి సుదర్శన హోమంలో ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పాల్గొన్నారు. ఆలయంలో కొలువైన శ్రీ ప్రహ్లాద వరద స్వామి, అమృతవల్లి అమ్మవారిని దర్శించుకుని అనంతరం ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న సుదర్శన హోమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన వెంట గంగుల విజయ సింహారెడ్డి ఉన్నారు.

ఆర్టీవో ఏజెంట్ కార్యాలయానికి వెళ్లి దాడి

విశాలాంధ్ర - ఆదోని క్రైం: ఆదోని ఆర్టీవో కార్యాలయంలో ఓ అధికారి కింద పనిచేసే ప్రైవేట్ వ్యక్తి ఏజెంట్ వద్ద అసిస్టెంట్ గా పనిచేసే వ్యక్తితో చేసిన సంభాషణల కారణంగా ఆదోని ఆర్టీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న అధికారి ఏజెంట్ కార్యాలయానికి వెళ్లి ఏజెంట్ అసిస్టెంట్ పై దాడి చేసినట్లు దాడి జరిగిన సమయంలో అక్కడ ఉన్న కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు తెలిపారు. గురువారం రాత్రి జరిగిన సంఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఓవర్ బ్రిడ్జి కింద ఆర్టిఓ ఏజెంట్ కార్యాలయంలో పనిచేస్తున్న అల్తాఫ్ అనే వ్యక్తి ఆర్టీవో కార్యాలయం వద్ద గురువారం ఓ ప్రైవేట్ వ్యక్తితో వాహనానికి సంబంధించిన ఎన్వోసీ సర్టిఫికేట్ కోసం రూ.2500 ఎలా తీసుకుంటారని సాదాసీదాగా మాటల్లో చెప్పడంతో సదరు వ్యక్తి ఆర్టీవో కార్యాలయ అధికారి వద్ద అసిస్టెంట్‌గా పని చేస్తున్న హాఫిజ్‌కు విషయం చెప్పడంతో, హాఫిజ్ ఆ విషయాన్ని ఆర్టీవో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ మనో హర్‌కు చెప్పినట్లు కొంతమంది తెలిపారు. దీంతో తన అసిస్టెంట్ హఫీజ్‌ను తీసుకొని ఓవర్ బ్రిడ్జి కింద ఉన్న ఆర్టీవో కార్యాలయానికి వెళ్లి వాదోపవాదాలు చేసుకున్న వీడియోలు ఆదోని పట్టణమంతా వైరల్‌గా మారాయి. ఆర్టీవో ఏజెంట్ అయిన మస్తాన్ తన కార్యాలయానికి వచ్చి, తన వద్ద పని చేసే అసిస్టెంట్‌పై ఎలాంటి ఆధారాలు లేకుండా మీరు ఎలా చేయి చేసుకుంటారని అధికారిని ప్రశ్నించి, మీరు ఇలా చేయడం మంచి పద్ధతి కాదని అధికారికి తెలిపారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోపై జూనియర్ అసిస్టెంట్ మనోహర్‌ను వివరణ కోరెందుకు ఫోన్ చేయగా, ఆయన అందుబాటులోకి రాలేదు. ఈ విషయంపై మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శిశిర దీప్తిను వివరణ కోరగా జరిగినటువంటి సంఘటనపై పూర్తిస్థాయి నివేదికను జిల్లా ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌కు పంపడం జరిగిందని తెలిపారు. నెల వ్యవధిలో ఆర్టీవో కార్యాలయం సంబంధించి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అవేస్, జూనియర్ అసిస్టెంట్ మనోహర్ వీడియోలు వైరల్ కావడంతో ఆర్టీవో అధికారులపై ఇలాంటి వీడియోలు ఎన్నడూ రాలేదంటూ ప్రజలు రకరకాలుగా చర్చించుకుంటున్నారు.

హామీలు అమలు కూటమితోనే సాధ్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పత్తికొండ: ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం అని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు తెలిపారు. శుక్రవారం మండలంలోని పెద్దహుల్తిలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలలో పెన్షన్ల పెంపు, దీపం పథకం, తల్లికి వందనం, ఉద్యోగాల భర్తీకి డీఎస్సీ నిర్వహణ అమలు చేయడం జరిగిందన్నారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివా రెడ్డి, మాజీ సర్పంచ్ తిప్పన్న, నాయకులు హోటల్ శ్రీనివాసులు, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ చెరువుపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు హర్షణీయం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : బి.తాండ్రపాడు గ్రామంలో ఉన్న గంగమ్మ చెరువు పూడ్చివేతలను తొలగించి చెరువును పునరుద్ధరించాలంటూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు అభినందనీయం. బి.తాండ్రపాడు గ్రామంలో నలుగురు ప్రైవేటు వ్యక్తులు గంగమ్మ చెరువును అక్రమంగా పూడ్చివేసి, నీటి నిల్వ సామర్థ్యాన్ని తగ్గించడంపై, 2021లో అప్పటి కర్నూల్ మాజీ ఎంపీపీ డి.రాజవర్ధన్ రెడ్డి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వద్ద పిటిషన్ దాఖలు చేశారు. సుదీర్ఘంగా విచారించిన ట్రిబ్యునల్, సర్వే నెం. 81/1, 299లో సుమారు 12 ఎకరాల భూమి చెరువు ముంపు ప్రాంతం పరిధిలోకి వస్తుందని నిర్ధారించింది. ఆ భూమిలో జరిగిన అక్రమ పూడ్చివేతలను తొలగించి, మట్టిని పూర్తిగా తొలగించి, చెరువును పూర్తి విస్తీర్ణంలో పునరుద్ధరించి, పరిరక్షించాలని ఆదేశించింది. ఈ కేసు విచారణ దశలో ఉండగానే, దురదృష్టవశాత్తు డి.రాజవర్ధన్ రెడ్డి కారు ప్రమాదంలో మరణించారు. వారి మరణానంతరం రాజవర్ధన్ రెడ్డి తండ్రి టిడిపి సీనియర్ నేత ఎదురూరు విష్ణువర్ధన్ రెడ్డి ఇంప్లీడ్ అయి, కేసును కొనసాగించి విజయం సాధించారు. పిటీషనర్ తరపున కర్నూలుకు చెందిన న్యాయవాది బి.మోహన్ కృష్ణ వాదనలు వినిపించారు. జూన్ 10న వాదనలు ముగియగా, ట్రిబ్యునల్ తీర్పును రిజర్వు చేసి, ఇవాళ తీర్పు వెలువరించింది. ఈ తీర్పుతో చెరువు పరిరక్షణకు న్యాయపరంగా బలమైన ప్రాతిపదిక ఏర్పడినట్లు భావిస్తున్నాను. ఇది ప్రకృతి పరిరక్షణకు, భవిష్యత్ తరాలకు నీటి భద్రతకు ఎంతో ముఖ్యమైనది.